కార్యకర్తల రక్షణ కోసమే డిజిటల్ బుక్


కూడేరులో పోస్టర్లు విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఉరవకొండలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


కంబదూరులో డిజిటల్ బుక్ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

కూడేరు: టీడీపీ శ్రేణులు, పోలీసుల దౌర్జన్యాలు ,దాడులతో ఇబ్బందులకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలకు అండగా నిలిచి రక్షణ కల్పించేందుకే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కూడేరులో ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి మండల నేతలతో కలిసి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, సర్పంచులు ఓబుళమ్మ, రంగారెడ్డి, ధనుంజయ్య, ఎంపీటీసీ సభ్యులు శివలాల్ రెడ్డి, పార్టీ నేతలు చంద్రశేఖర్, రామాంజనేయులు, ధనుంజయ్య, ఈశ్వరయ్య, అక్కులన్న, ఓబుళపతి, నాగరాజు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, రూరల్ కన్వీనర్ రాయంపల్లి ఎర్రిస్వామి, ఏసీ ఎర్రిస్వామి, బసవరాజు, విడపనకల్ మాజీ జెడ్పీటీసీ ఎర్రిస్వామి, ములగిరిపల్లి ఓబన్న, బూదగవి ధనుంజయ, గందోడి మారేష్, వెలిగొండ పొట్టిపాడు ప్రతాప్, మహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్ట్ చేయటం దుర్మార్గమని అన్నారు.

విడపనకల్లు: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కురుబ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి భరత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కరణం భీంరెడ్డి, యువ నాయకుడు దేశాయ్ సిద్ధార్థ, మాజీ సర్పంచు దేశాయ్ చంద్రనాథ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న , మండల మహిళా అధ్యక్షురాలు బోయ ఓబుళమ్మ, సర్పంచు రామాంజినరెడ్డి, ఎంపీటీసీ తిమ్మరాజు, కేపీసీ కన్వీనర్, హనుమంతుయాదవ్, కోఆప్షన్ సభ్యులు లతీఫ్, మైనార్టీ నాయకులు వలీ, యువరాజు, ఉలిగన్న, మారెన్న, డిష్.వెంకటేష్, వన్నూరుస్వామి, జనార్దనరెడ్డి, హంపయ్య, మేకల రామాంజి, బసవరాజు, మంగళి హనుమంతు, ఆదిమల్ల, శేఖర్, మలికార్జున, పిమారెన్న, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు డిజిటల్ బుక్ రక్షణ కవచం లాంటిదని, ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, బీసీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు డిష్ సురేష్, మండల ఉపాధ్యక్షుడు ఉస్మాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, రైతు విభాగం మండలాధ్యక్షుడు భరత్‌రెడ్డి, రైతు విభాగం మండల ప్రధాన కార్యదర్శి భూమా ముస్తురురెడ్డి, సర్పంచులు కురుబ లక్ష్మయ్య, భూమా కమలమ్మ, ఎంపీటీసీ రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ప్యాపిలి కిష్టప్ప, పార్టీ మండల కార్యదర్శి రాకెట్ల బాబు, జిల్లా నాయకుడు వీరభద్రగౌడ్, నాయకులు రఘుపతి, పరమేష్, నాగేంద్ర, పూజారి సురేష్, బెస్త ఆది, సునిల్, ప్యాపిలి భీమా, రామాంజినేయులు, కిష్టన్న, కమలపాడు చంద్రా, నరేంద్రగౌడ్, చలపతి, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం (కంబదూరు): వైఎస్సార్‌సీపీ శ్రేణులకు డిజిటల్ బుక్ బ్రహ్మాస్త్రం లాంటిదని ఆ పార్టీ నాయకులు అన్నారు. కంబదూరు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జిల్లా బూత్ కార్యదర్శి నీలి శంకరప్ప, రూరల్ కన్వీనర్ హనుమంతరాయుడు, పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప మాట్లాడారు. కూటమి నేతల దౌర్జన్యాలు, అవినీతి అధికారుల వివరాలను డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలన్నారు. ఎక్కడైనా పార్టీ శ్రేణులకు అన్యాయం జరుగుతుందని తెలిసిన వెంటనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు. డిజిటల్ బుక్ లో నమోదు చేసిన వివరాలను పూర్తిగా పరిశీలించి అధికారంలోకి రాగానే చట్టబద్ధంగా సరైన గుణపాఠం చెప్పేందుకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఎంపీటీసీలు మల్లేశ్, బసప్ప, బూత్ కన్వీనర్ మీ సేవ కుమార్, బీసీ సెల్ తలారి రమేష్, క్రిస్టియన్ మైనార్టీ రవి, క్రాంతికుమార్, రాజు, రామస్వామి, గోపి, శివ ప్రసాద్, బేల్దారి హనుమంతరాయుడు, గురుమూర్తి, కురాకులపల్లి రామాంజనేయులు, పవన్, గాజుల వసంత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శెట్టూరు: కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు అండగా నిలిచేందుకే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిట్ బుక్‌ను తీసుకొచ్చారని ఎంపీపీ సోమనాథరెడ్డి, మండల కన్వీనర్ ఎంఎస్ రాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యక్తలు కలసి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, పార్టీ అనుబంధ సంఘం నాయకులు తిప్పేస్వామి, హరినాథ రెడ్డి, మహాబలి, వీరభద్రప్ప, వీరాంజినేయులు, శ్యామ్, రామాంజనేయులు, ప్రతాప్, మండల అధ్యక్షుడు నాగేంద్ర, నాయకులు జీవన్ గోపాల్ రెడ్డి, లింగప్ప, నాగేంద్ర, బాలు, గొల్ల కిష్టప్ప, రఫీ, మహమ్మద్, వడ్డే వెంకటేశులు, మనోజ్, ఇస్మాయిల్, ఈడిగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: అన్యాయానికి గురైన పార్టీ శ్రేణులకు డిజిటల్ బుక్ అండగా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలసి వారు డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అనుబంధ సంఘాల నాయకులు గోపాల్‌రెడ్డి, మహేష్‌స్వామి, సునీల్, మండల ఉపాధ్యక్షుడు రాము, యువజన విభాగం అధ్యక్షుడు ఏసేప్, మాజీ ఎంపీపీ మహదేవప్ప, సర్పంచ్‌లు నాగభూషణ, గంగాధర, మండల రైతు విభాగం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మంజు, దివ్యాంగులు సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు మహలింగ, ఐటీ వింగ్ ఉమేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు శరణప్ప, ఆర్ఎంపీ మహత్మరెడ్డి, మండల కార్యదర్శులు గోవింద, మాంతేష్, నాయకులు గోపాల్, లింగన్న, వన్నూర్‌స్వామి, బచ్చళ్లి, మంజు, ప్రశాంత్, మారుతి తదితరులు పాల్గొన్నారు.


శెట్టూరులో పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు


విడపనకల్లులో..


బ్రహ్మసముద్రంలో..


వజ్రకరూరులో..

క్లుప్తంగా

పాడి ఆవుల కోసం దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి: స్థానిక కుసుమగిరి ఫార్మర్ ప్రొడ్యూజర్ కంపెనీ సౌజన్యంతో రైతులు పాడి ఆవుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ సీఈఓ నరసింహమూర్తి, డైరెక్టర్ లక్ష్మీపతి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అక్టోబర్ 5 లోపు స్థానిక కుసుమగిరి రైతు సంఘం కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు.

ఎస్ఎస్ ట్యాంకుకు సజావుగా తుంగభద్ర జలాలు


ఎస్ఎస్ ట్యాంకులో నిల్వ ఉన్న నీరు

రాయదుర్గంటౌన్: డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెచ్చెల్సీ శాశ్వత మంచినీటి పథకం కింద రాయదుర్గం పట్టణానికి తాగునీటిని అందజేస్తున్న కణేకల్లులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు హెచ్చెల్సీ నుంచి తుంగభద్ర జలాల పంపింగ్ సజావుగా సాగుతోంది. ట్యాంకు పూర్తి నీటి సామర్థ్యం 3,052 మిలియన్ లీటర్లు కాగా.. ప్రస్తుతం ఆదివారం నాటికి 2,400 మిలియన్ లీటర్ల నీరు నిల్వ చేరింది. నాలుగు మోటర్ల ద్వారా హెచ్చెల్సీ నుంచి రా వాటర్‌ను ఎస్ఎస్ ట్యాంకులోకి పంపింగ్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, డీఈ సురేష్ తెలిపారు. అక్టోబర్ నెలాఖరులోగా ఎస్ఎస్ ట్యాంకు పూర్తి స్థాయినీటి మట్టానికి చేరుకుంటుందన్నారు.

స్టార్టర్లు, కేబుల్ చోరీలతో రైతుల్లో ఆందోళన

రాయదుర్గంటౌన్: మండలంలో ఇటీవల తోటలు, పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు అమర్చిన కేబుళ్లు, స్టార్టర్లు చోరీకి గురవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బాధితులు ఫిర్యాదు చేస్తున్నా చోరీలు అదుపులోకి రావడం లేదు. ఇప్పటికైనా పోలీసులు నిఘా ఉంచి చోరీలు అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ రెన్యువల్ చేయాలి

కళ్యాణదుర్గం: ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ రెన్యువల్ చేసేలా కృషి చేయాలని స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు, పెన్షనర్లు కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ వసంతబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సేవలు నిలిచిపోకుండా కేంద్రం వెంటనే ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహులు, పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, డాక్టర్ దేశం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈశ్వరయ్య, మల్లికార్జున గౌడ్, మధుసూదన్, రామాంజనేయులు, చల్లా కిశోర్, పాపన్న, భగవాన్ దాస్, కృష్ణయ్య చౌదరి, హరికృష్ణ, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం


వెంకటేశ్వర్లను సన్మానిస్తున్న ఆలయ సేవాకమిటీ సభ్యులు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని మంజునాథ స్వామి ఆలయ అభివృద్ధికి విశ్రాంత ఉపాధ్యాయుడు రాచెర్ల వెంకటేశ్వర్లు రూ.2 లక్షలను విరాళంగా అందించారు. ఆలయ సేవా కమిటీ సభ్యులు దాతను శాలువ, పూలమాలలతో సన్మానించారు.

జోడు లింగాలకు పూజలు


జోడు లింగాలకు క్షీరాభిషేకం చేసిన దృశ్యం

కూడేరు: మండల కేంద్రంలోని శివపార్వతుల స్వయంభు జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జోడులింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శివశంకర్‌శాస్త్రి , మహేష్ , శివలు జోడు లింగాలకు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం చేశారు. భక్తులు శివపార్వతులను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

రామలింగేశ్వరుడికి పూజలు



వజ్రకరూరు: మండలంలోని జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, రుద్రాభిషేకం, అర్చనలు, మహా మంగళ హారతి ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

గ్రీవెన్స్‌కు రాని అధికారులు

- ఇబ్బందుల్లో అర్జీదారులు


విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద అధికారుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

విడపనకల్లు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక అంటూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌పై అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. అర్జీదారుల సమస్యలకు వెంటనే పరిష్కారం ఇవ్వాలన్న కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. సోమవారం విడపనకల్లు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు 18 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉంది. అయితే కేవలం వ్యవసాయాధికారి, హౌసింగ్, ఐకేపీ, జీబీసీ, ఐసీడీఎస్, మండల పరిషత్ కార్యాలయం నుంచి ఈఓఆర్డీ మాత్రమే హాజరయ్యారు. రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో దాదాపు మూడు నెలలుగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. కనీసం గ్రీవెన్స్ రోజైన వస్తే కనీసం అర్జీలు తీసుకునే వారే లేకపోవడంతో ప్రజలు కార్యాలయ ఆవరణలో చెట్ల కింద, అర్జీలతో ఉండిపోయారు.

సరస్వతీదేవి.. నమోనమః



ఉరవకొండలో సరస్వతీదేవి అలంకరణలో జగదీశ్వరీదేవి

దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఎనిమిదో రోజు సోమవారం రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో దేవాలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

– సాక్షి బృందం:


కుందుర్పిలో పూజలందుకుంటున్న కుందుర్పమ్మ


సరస్వతీదేవిగా ఉరగాద్రి చౌడేశ్వరి


కళ్యాణదుర్గంలో సరస్వతీ దేవిగా అమ్మవారు


రాయదుర్గంలో సరస్వతీదేవిగా పెద్ద బన్నీ మహంకాళిదేవి


గుమ్మఘట్ట మండలం తాళ్లకెరలో సరస్వతిదేవిగా రుద్రకాళి


గోవిందవాడలో భస్మం అలంకరణలో కన్యకాపరమేశ్వరి

మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు


రికార్డులు తనిఖీ చేస్తున్న డీసీ నాగమద్దయ్య

రాయదుర్గం: ఎమ్మార్పీ కంటే ఎక్కువ దరకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. సోమవారం ఏఈఎస్ శ్రీరామ్‌తో కలసి రాయదుర్గం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్‌హెచ్ఓ మహేష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెంచి, అక్కడి మద్యం ఏపీలోకి దిగుమతి కాకుండా కట్టడి చేయించామన్నారు. అనంతరం కర్ణాటక సరిహద్దునున్న డీ హీరేహాళ్ మండలం ఓబుళాపురం చెక్‌పోస్టును తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: కర్ణాటక మద్యం అక్రమ సరఫరాను అరికట్టేందుకు గట్టి నిఘా ఉంచాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య అధికారులను ఆదేశించారు. కణేకల్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసుస్టేషన్‌ను అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎన్‌ఫోర్స్‌మెంటు ఎం.శ్రీరామ్‌తో కలిసి ఆయన సోమవారం తనిఖీ చేశారు. బొమ్మనహాళ్, బొల్లనగుడ్డం, గోవిందవాడ తదితర గ్రామాలు కర్ణాటక సరిహద్దులో ఉన్నాయని, కర్ణాటక మద్యం ఈ గ్రామాల మీదుగా మన రాష్ట్రంలో వచ్చే అవకాశముందని, ఎప్పటికప్పుడు సరిహద్దు గ్రామాల్లో పహారా పటిష్ఠం చేయాలని ఆదేశించారు. అనంతరం పలు మద్యం కేసుల గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు.

ఉంతకల్లులో తెగిపడ్డ విద్యుత్ తీగ


తెగిపోయిన విద్యుత్ వైరు

బొమ్మనహాళ్: ఉంతకల్లులోని పాత పంచాయతీ కార్యాలయం వీధిలో విద్యుత్ తీగ అకస్మాత్తుగా తెగి నేలపై పడిన ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వర్షం పడుతున్న సమయంలో స్తంభం నుంచి తీగ తెగిపడగా.. ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అధికారులు విద్యుత్ సరఫరా నిలిపేశారు.

నోటీసులతో బెదిరించడమేంటి?

- వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ల ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్‌పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: ఇందిరమ్మ పథకం లబ్ధిదారులను నోటీసుల పేరిట బెదిరించడమేంటని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన సోమవారం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఏడు అభివృద్ధి అంశాల్లో నాలుగో అంశంపై కౌన్సిలర్లు బండి అజయ్, పొరాళ్ల గోవిందరాజులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో దానిని వాయిదా వేసి.. మిగతా అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జరిగిన జీరో అవర్‌లో కౌన్సిలర్లు బండి అజయ్, పొరాళ్ల గోవిందరాజులు, తాశ సాబిరాబీ, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశారన్నారు. వారికి ఎటువంటి రుణ సౌకర్యం కల్పించకపోయినా.. ఇల్లు కట్టుకుంటారా.. లేక స్థలం రద్దు చేయాలా అనే రీతిలో అధికారులు వ్యవహరిస్తుండటం సరైన పద్ధతి కాదన్నారు. అధికారుల ఒత్తిడితో పాటు కొందరు అనధికారిక వ్యక్తులు ఇందిరమ్మ లబ్ధిదారులను బెదిరించి.. స్థలాలు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ జరగని విధంగా రాయదుర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు తహసీల్దార్ నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తుండడం ఏమిటని నిలదీశారు. గత ప్రభుత్వంలోని జగనన్న ఇళ్లకు సైతం బిల్లులు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. హౌసింగ్ ఏఈ చైతన్య మాట్లాడుతూ జగనన్న లేఅవుట్ లబ్ధిదారులకు బిల్లులు వస్తాయన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎలాంటి స్కీమూ అందుబాటులో లేదని చెప్పారు. మరి అలాంటపుడు ఇళ్లు కట్టుకోవాలంటూ ఒత్తిడి పెంచితే.. వారు డబ్బు ఎక్కడినుంచి తెచ్చుకోవాలని కౌన్సిలర్లు ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల్లో టీడీపీ ఇన్‌చార్జ్‌లకు పెద్దపీట వేస్తూ.. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్లు గోవిందరాజులు, బండి అజయ్, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు మండిపడ్డారు. దీనికి చైర్‌పర్సన్ కూడా స్పందిస్తూ అధికారులు పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ఎక్కడో పొరపాటు జరిగిందని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ డీఈ సురేష్, టీపీఎస్ మురళి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్, ఏఈ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అర్బన్ సీఐ బాధ్యతల స్వీకరణ



కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం అర్బన్ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా హరినాథ్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటాతూ పట్టణంలో పేకాట, మట్కా తదితర జూదాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు.

ఈ- క్రాప్ నమోదు తప్పనిసరి

కుందుర్పి: రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని ఏఓ విజయ్‌కుమార్, ఏఈఓ కులశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని బసాపురం రెవెన్యూ గ్రామంలో ఈ-క్రాప్ నమోదు కార్యక్రమం చేపట్టారు. మండలంలోని 10 రెవెన్యూ గ్రామాల్లో 60శాతం వరకూ ఈ-క్రాప్ నమోదు పూర్తయినట్లు ఏఓ తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో మండల వ్యాప్తంగా 8 వేల హెక్టార్లలో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేశారన్నారు. రైతులు సత్వరం ఈ-కేవైసీ చేయించుకోవాలని లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీలు, బీమా అందవన్నారు. అలాగే మరో 7 గ్రామ పంచాయతీల్లో యూరియా పంపిణీ చేయాల్సి ఉందన్నారు.

నిరసనకు తరలిరండి

గుమ్మఘట్ట: ప్రభుత్వ నూతన మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలోకి తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసనకు రాయదుర్గం నియోజకవర్గంలోని ఎస్సీలు తరలిరావాలని ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన గుమ్మఘట్టలో విలేకరులతో మాట్లాడారు. అనంతపురంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం


మురికి గుంతల్లో స్ప్రే చేయిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

సాక్షి ఎఫెక్ట్..

బొమ్మనహాళ్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. 'తాండవిస్తున్న అపరిశుభ్రత' అనే శీర్షిక 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన వైద్యాధికారులు దర్గాహొన్నూరు పీహెచ్‌సీ పరిధిలోని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతను తప్పక పాటించాలని ప్రజలకు సూచించారు. అనంతరం ఇంటింటా తిరిగి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భారతి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సత్కారం

గుమ్మఘట్ట: పదోన్నతి పొంది బదిలీపై గుమ్మఘట్ట ఎంపీడీగా బాధ్యతలు చేపట్టిన జయరాములును సర్పంచులు రమేష్, ఉమేష్, రాజేష్ తదితరులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రజాప్రతినిధులను కోరారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

బొమ్మనహాళ్: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ మునివేలు, ఎస్ఐ నబీరసూల్ సూచించారు. సోమవారం హరేసముద్రం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలను రక్షించేందుకు రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో కక్షలు, గొడవల జోలికి వెళ్లకుండా అందరూ కలసి మెలసి జీవించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పేస్వామి, సర్వేయర్ రవితేజ, ఆర్ఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.